



# సాలంగుండా

కొ. తిరుమలరావు

["ఈయనే రంగారావుగారు. మన అప్పారావు అన్నగారు" అని వెంకటేశ్వరరావు పరిచయం చేశాడు. ఆయన చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు. ముప్పై అయిదు, నలభై సంవత్సరాలుండవచ్చు. కణతల దగ్గర జుట్టు కొంచెం నెరిసి వుంది. "ఇతడే తిరుమలరావు."

"మీకు జ్ఞాపకం లేదుకాని మీ యింటికి వచ్చినప్పుడు ఒకటి రెండుసార్లు చూశాను" అని నేనన్నాను.

"అలాగా! మీ పేరు విన్నాను లెండి" అని రంగారావుగారు మళ్ళీ చిరునవ్వు నవ్వారు. కొన్ని క్షణాలు ఎవరూ మాట్లాడలేదు. అప్పటికే చీకటి పడుతూ వుంది. మేము ముగ్గురం హుస్సేన్‌సాగర్ దగ్గర నుంచుని వున్నాము. నేనూ, వెంకటేశ్వరరావూ, అప్పారావూ కలిసి చదువుకున్నాము. అప్పారావు తండ్రిది చిన్న జమీందారీ అయినా ఆస్తి బాగా ఉండేది. ఆయన పోయిన తర్వాత అప్పారావు మద్రాసులో ఒక ఫ్యాక్టరీ ఏదో పెట్టాడు. రంగారావు పదహేను, పదహారేళ్ళ మునుపు రాజకీయాలలో పడిపోయాడు. దీనిలో కొంచెం విశేషం లేకపోలేదు. వాళ్ళ తండ్రి జస్టిస్ పార్టీలో చిన్న నాయకులలో ఒకడు. రంగారావు క్రమంగా జాతీయవాదిగా మారి జైలుకు వెళ్ళడం ఆయనకి కష్టం కలిగించినదని విన్నాను. ప్రస్తుతం రంగారావు ఎన్నికలలో గెలిచి శాసనసభ్యుడుగా ఉంటున్నాడు.

సంభాషణ మళ్ళీ ఏ విధంగా మొదలు పెట్టాలో తెలియలేదు. కొంచెం ఆలోచించగా రంగారావు చిన్న వయసులో మంచి "షికారీ" అని జ్ఞాపకం వచ్చింది.

"ఇంకా వేటకి వెడుతూ ఉంటారా?" అని అడిగాను. వెంకటేశ్వరరావు కూడా

"మీ దగ్గర తుపాకులు చాలా ఉండేవిగా. ఏమైనాయి?"

అని అడిగాడు.

"ఇప్పుడటువంటి వేమీ లేవండీ! కొన్ని గవర్నమెంటువారు తీసుకున్నారు. తక్కినవి అమ్మేశాం—" రంగారావు ఏదో ఆలోచిస్తున్న వాడిలాగ చెప్పాడు.

"కాని ఇంకా నా దగ్గర ఒకటి మాత్రం ఉంది-" అన్నాడు పరధ్యాన్నంగా. అని, మళ్ళీ కోలుకొని ఇంకేదో చెప్ప బోయాడు కాని నా కెందుకో అలా వదిలిపెట్ట బుద్ధి కాలేదు.

"ఏం చేస్తున్నారు తుపాకితో? ఊరికే ఇంట్లో పెట్టుకుంటున్నారా?".

రంగారావు వెంటనే జవాబు చెప్పలేదు. తర్వాత, "నేను తుపాకి, అని చెప్పలేదు. తుపాకిలకు సంబంధించిన టెలిస్కోప్ ఒకటి ఉంది. అసలీవిషయం నేను సాధారణంగా చెప్పను. అడిగారు కాబట్టి చెప్తున్నాను. ఇంకెక్కడైనా పోయి కూర్చుందాం రండి." అని ఒక సిమెంటు కుర్చీవైపు నడిచాడు.]

* * *

రంగారావు వాళ్ళకు తెలిసిన ఒకాయన కలకత్తాలో ఉండేవాడట. ప్రతి సంవత్సరం కాకపోయినా అప్పుడప్పుడూ వారింట్లో వారెవరైనా కలకత్తాకువెళ్ళి ఆయనతో ఉంటూ ఉండేవారు. ఆయన కూడా వాళ్ల తండ్రిలాగే బ్రిటిష్ ప్రభుత్వం వైపు మొగ్గేవాడు. ఆ సంవత్సరం "పూజ" ఉత్సవాల సమయంలో కలకత్తకు వెళదామని రంగారావు నిశ్చయించుకున్నాడు. అతని తండ్రిమాత్రం ఇష్టపడలేదు. అసలే యుద్ధకాలం. అందులో ఆగస్టులో పెద్ద 'అల్లర్లు' జరిగాయి, ఎందుకన్నాడు కాని ఎలాగో ఒప్పించి రంగారావు వెళ్ళాడు. అప్పారావు మాలాగే పదేళ్లలోపు వాడుకాబట్టి వెనుక ఉండిపోయాడు. రంగారావుకప్పుడు ఇరవై సంవత్సరాలు కూడా లేవు. చిన్నప్పటి నుంచి వేట, టెన్నిస్ ఇవన్నీ అంటే చాలా ఉత్సాహంగా ఉండేవాడు......

'హౌరా' స్టేషన్‌లో తను స్నేహితుడి తాలూకు మనిషి ఎదురయ్యాడు. ఊరంతా చాలా కల్లోలంగా ఉందని చెప్పాడు. ఈ 'అల్లర్ల' విషయమై ఒక పెద్ద అధికారిని నియమించినట్లూ, అతనప్పుడింకా కలకత్తాలోనే ఉన్నట్లూ అనుకుంటున్నారని చెప్పాడు. రంగారావుకీ విషయాలన్నీ విసుగు పుట్టించాయి. రాజకీయాలంటే తనకేమాత్రం ఆసక్తి ఉండేదికాదు. అన్నిటికీ 'ఊ' కొడుతూ కావలిసిన చోట్ల ఆశ్చర్యం ప్రదర్శించాడు. అప్పటికింకా పండుగ ఉత్సవాలు మొదలు పెట్టలేదు. యుద్ధకాలమయినప్పటికీ సన్నాహాలు జరుగుతూనే ఉన్నాయి.

మొదటి రెండురోజులూ రంగారావు తనున్న ఇంటాయనతో తిరుగవలసి వచ్చింది. మూడో రోజున ఆయన తొందరపనిమీద ఎక్కడికో వెళ్లాడు. రంగారావుకు బాగా తెలిసిన ఇద్దరు ముగ్గురిలో ఒకతనికి జ్వరంగా ఉంది. రెండవ మనిషి అసలు ఊళ్ళోనే లేడని తెలిసింది. అందుచేత రోజంతా నే ఊరంతా తిరుగుతూ ఉండేవాడు.

ఒకరోజు మధ్యాహ్నం 'స్టాంపులు' కావలసివచ్చి పోస్టాఫీసుకు వెళ్ళాడు. లోపలవరుసలో నుంచున్నాడు. ప్రక్కన ఒక మనిషి సరిగ్గా వ్రాయని కలంతో తంటాలుపడుతున్నాడు. చివరికి విసుగుతో దాన్ని విదిలిస్తే సిరా రంగారావుతోబాటు ఇద్దరు ముగ్గురిపైన చిందింది. అది ఎర్ర రంగు సిరా. సరిగ్గా రంగారావు కాలర్ పైన పడింది. కలం విదిలించినతను అందరినీ క్షమాపణ వేడుకొని వెళ్ళిపోయాడు. రంగారావు పోస్టాఫీసు బయటికి వచ్చేసరికి రెండు గంటలయింది. ఏం చెయ్యాలో తోచక విక్టోరియా మెమోరియల్ హాల్ వైపు వెళ్దామనుకున్నాడు.

మూడు కొట్టొందనగా రంగారావు ఒక చెట్టుక్రిందనుంచుని ఎక్కడికి వెళదామా అని ఆలోచిస్తున్నాడు. పోస్టాఫీస్‌లోని సంఘటన జ్ఞాపకంవచ్చి కాలర్ వైపు చూసుకున్నాడు. ఎర్ర మరక దమ్మిడీకన్నా కొంచెం చిన్నదిగా ఉంది.

"మీ దగ్గర నిప్పుపెట్టె ఉందా?" ఎవరో హిందీలో అడగటంవిని తలఎత్తి చూశాడు. పొట్టిగా, ఎర్రగా నోట్లో చుట్ట పెట్టుకుని ఉన్నాడు. తనవైపు చేయి చాపుతున్నాడు.

"లేదు" అన్నాడు రంగారావు. అతను నోట్లోనుంచి చుట్టతీసి రంగారావు చేతిలో ఒక చిన్న కాగితం ముక్కా, నీలం గుండీ పెట్టి, "నాలుగ్గంటలకల్లా అక్కడికి వెళ్ళు. ఈ గుండీ కాలర్ కున్న చిల్లులో పెట్టుకో!" అనేసి చకచక నడిచి వెళ్ళిపోయాడు. రంగారావు పిలుద్దామనుకుంటూ ఉంటే దగ్గిర ఉన్న కారెక్కి వెళ్లిపోయాడు.

చేతిలో కాగితం ఏమిటోనని చూచాడు రంగారావు. కలకత్తా ఉత్తర భాగంలో ఎడ్రస్ ఒకటి వ్రాసి ఉంది. దానిక్రింద మూడు 'X' మార్కులున్నాయి. మొదట అవతల పారేద్దామనుకున్నా అక్కడికి వెళ్ళి చూద్దామనిపించింది.

అది ఒక పాత మేడ. రెండో అంతస్తులో ఉంది తను వచ్చిన నంబరు గది. మేడ క్రిందిభాగంలో కొన్ని అంగళ్ళున్నాయి. పైన ఒక హోటలు, దాని పైన అద్దెకివ్వబడే గదులు. తలుపు వేసి ఉంది. తిరిగి వెళ్లిపోదామా అనుకున్నాడు రంగారావు. అసలిదంతా ఏమిటోకూడా తనకు తెలియదు. అనవసరంగా జోక్యం చేసుకోవడం దేనికని ఒకవైపు అనిపిస్తూ ఉంది. కాని తెలుసుకోవాలని మరొకవైపు ఉబలాటం. జేబులోనుంచి నీలంగుండీ తీసి పెట్టుకున్నాడు. తలుపు తట్టాడు. లోపల ఎవరో కదిలినట్లు శబ్దమయింది. కొంతసేపటి తర్వాత తలుపు తెరుచుకుంది. లోపలనుంచి చేపలవాసన వచ్చింది. తలుపుతీసిన మనిషి తనవైపు ప్రశ్నార్థకంగా చూశాడు. వయస్సు ముప్ఫై నలభై మధ్య ఉండవచ్చు. సన్నగా బలహీనంగా ఉన్నాడు. రంగారావు ఏమి చెప్పాలో తెలియక తన చేతిలోని కాగితం ముక్క అతనికిచ్చాడు. దాన్ని చూసి తర్వాత తన కాలర్‌లోని నీలంగుండీని పరీక్షగా చూశాడు.

"లోపలికి రా," అన్నాడతను బెంగాలీలో.

రంగారావు లోపల అడుగు పెట్టడంతోటే తలుపు మూసివేశాడు. చేపలవాసన ఇంకా ఎక్కువగాఉంది. ఒకమూల పక్కచుట్ట, చిన్న పెట్టె కూజా; మధ్యన చాప, దాని ముందు పళ్లెంలో భోజనం-తింటూఉండగా తను వచ్చిఉంటాననుకున్నాడు రంగారావు.

"సర్కార్ ఏం చెప్పాడు?"అని రంగారావునడిగాడు మళ్ళీ బెంగాలీలో. రంగారావుకీ భాష బాగావచ్చు, తరచుగా కలకత్తాకు వస్తూఉండటంచేత.

"ఏమీ చెప్పలేదు, ఇక్కడికి రమ్మని తప్ప."

"ఊ!" అని తను భోజనం ముగించేందుకు కూర్చున్నాడు. రంగారావు కూడా ఒక మూల కూర్చున్నాడు.

తింటూ. "అక్కడ గది వారం రోజులు బుక్ చేశాను అతికష్టంపైన. అయిదుగంటలకి వాడు బయటికివస్తాడు. అప్పుడే అంతా అయిపోవాలి." అన్నాడు.

ఈ 'అంతా' ఏమిటో రంగారావు కర్థం కాలేదు. కొంచెం కలవరపెట్టింది కూడా.




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

# ★ నీలంగుండే ★

నిజం చెప్పేసి తప్పించుకు పోదా మను కున్నాడు.
కున్నాడు కాని ధైర్యం చాలలేదు. అసలు   మీ పేరేమిటి ?" అని కొంత సేపయిన
సంగతి తెలిసిన తర్వాత చూద్దాంలే అను   తర్వాత అడిగాడు.

"పేర్లడగడం మంచిదికాదు. నీ పేరు నేనడగలేదు. కాని కావలిస్తే 'చక్రవర్తి' అను." అది నిజంగా అతనిపేరు కాదని రంగారావు గ్రహించాడు. తనపేరేమని చెప్పాలో తెలియక ఊరుకున్నాడు.

చక్రవర్తి భోజనం ముగించి లేచి చెయ్యి




RP. 161-X52 TL   ఆస్ట్రేలియాయందలి రెక్సోనా ప్రొప్రయిటరీ లి., తరఫున హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారత దేశంలో తయారు చేయబడినది.

కడుక్కున్నాడు. ఎంగిలి వస్తువుల్ని బయట పారవేసి తిరిగివచ్చాడు.

"ఇక పోదాం, రా!" అని చొక్కా వేసుకున్నాడు. రంగారావు కూడా లేచి నుంచున్నాడు. చక్రవర్తి చిన్న సంచీ నొకదానిని పట్టుకుని వచ్చాడు. ఇద్దరూ బస్ స్టాండ్‌కు వెళ్లి నుంచున్నారు.

మిలిటరీ బారక్స్ దగ్గర దిగారు. చక్రవర్తి కొంచెం సందులవెంబడి తిప్పి ఒక పాత 'లాడ్జి'లోనికి వెళ్లాడు. పైన చిన్న గది తలుపు చక్రవర్తి తీసినతర్వాత రంగారావు లోపలికి వెళ్లాడు. చక్రవర్తి తలుపుకి గడియ వేసి ఒక మూలనున్న పక్కచుట్ట విప్పడం మొదలు పెట్టాడు. ఆ గదిలో ఈ పక్కచుట్ట తప్ప ఇంకే సామాన్లూ లేవు. రెండూ కిటికీలూ మూసిఉన్నాయి. రెండిటికీ తెరలు వేసి ఉన్నాయి. చక్రవర్తి పక్కచుట్టలోనుంచి ఒక పెద్ద తుపాకి తీశాడు. ఆ తుపాకికి చిన్న టెలిస్కోపు తగిలించిఉంది. రంగారావు దానిని చూసి గాభరాపడ్డాడు. 'అంత' అంటే ఏమిటో కొంచెం ఊహించుకో గలిగాడు. తుపాకిని చక్రవర్తి చేతులోంచి తీసుకుని పరీక్షించి చూశాడు.

చక్రవర్తి తనవైపు దీక్షగా చూస్తున్నాడని తెలుసుకుని గొంతుక సవరించుకొని, "సర్కార్ నాతో ఏమీ చెప్పలేదు. అతను నాకు సరిగ్గా తెలియదుకూడా. అసలు నేను ఊరువాడిని కానని మీకు తెలుసు ననుకుంటా! వివరాలు చెప్తే..." అని మాటలు మింగాడు. చక్రవర్తి ఈ మాటలవల్ల బాగా కలతచెందినట్లు రంగారావు గ్రహించాడు.

"ఆశ్చర్యంగానే ఉంది సర్కార్ నీతో చెప్పకపోవడం — ఇక్కడివాడివి కాదని మాత్రం నాతో చెప్పాడు...అసలు నిన్ను పంపింది సర్కారేనా?" చక్రవర్తి చివరి వాక్యాన్ని తీక్షణంగా అడిగాడు. రంగారావు తనకి కాగితాన్నిచ్చిన మనిషి ఎట్లా ఉన్నాడో చెప్పాడు. చక్రవర్తి అసంతృప్తిగా తల ఆడించి ఆలోచనలో పడిపోయాడు. రంగారావు ఒక కిటికీ తలుపులు తెరిచి బయటికి చూశాడు. ఈలాడ్జి వెనుక భాగం కాబోలు చిన్నదొడ్డి, దానిచుట్టూ ఉన్న గోడ, అవతల కొంచెం బయలు ప్రదేశం కనపించాయి. గోడమీద గాజు పెంకులు పొదివి ఉన్నాయి. బయలు ఎగుడు దిగుడుగా ఉంది. పొదలు తప్ప వేరే చెట్లేమీ లేవు. దానికి అవతల కొన్ని ఇళ్లూ ఒక వైపున పెద్ద 'జింక్ షెడ్‌ల' వరస. ఈ 'షెడ్‌ల'కు ఎదురుగా, రంగారావు ఎడమ చేతివైపు ఒక పార్కు ఉంది. షెడ్‌లు ఏవో 'గోడౌన్'లయిఉంటాయనుకున్నాడు. క్రింద దొడ్లో ఎవరూ లేరు. చెత్త బాగా పోగయి ఉంది.

తలుపు కొట్టిన చప్పుడు విని రంగారావు వెనక్కు తిరిగాడు. చక్రవర్తి ఒక చెయ్యి ఎత్తి రెండవ చేతితో తన సంచీలోనుంచి రివాల్వర్ ఒకటితీసి నిశ్శబ్దంగా నుంచున్నాడు. మళ్లీ తలుపుమీద నాలుగుసార్లు వరసగా ఎవరో తట్టారు. అది ఏదో సంజ్ఞ వంటిదని రంగారావు గ్రహించాడు. చక్రవర్తి తుపాకి దింపి తలుపు కొంచెం తెరిచాడు. రంగారావు తుపాకిని సిద్ధంగా పట్టుకున్నాడు, ఎందుకో సరిగ్గా తెలియకుండానే. చక్రవర్తి రివాల్వర్ సంచీలో మళ్ళీ పెట్టివేశాడు.

ఇద్దరు లోపలికి వచ్చారు. ఒకతనికి సుమారు ఏభై ఏళ్లుండవచ్చు. జుట్టు బాగా నెరిసిపోయి ఉంది. మందమైన కళ్లద్దాలలో నుంచి కళ్లు చిన్నవిగా కనబడుతున్నాయి. రెండవ మనిషి బాగా చిన్నవాడు. రంగారావు వయసువాడే.

తలుపు మూయగానే ఆ మధ్యవయస్కుడైన మనిషి చక్రవర్తి వైపు తిరిగి, "ఇతనెవరు?" అన్నాడు. చక్రవర్తి అదిరిపోయి, "సర్కార్ పంపిన మనిషి—" అంటూనే సంచీలోకి చెయ్యి పెట్టబోయాడు. రంగారావు తన తుపాకీతో అతని చేతిమీద కొట్టి వెనక్కి జరిగిపోయాడు. చక్రవర్తి సంచిని వదిలివేసి బాధతో తన చేతిని పట్టుకుని మూలుగుతున్నాడు.

"ఎవరూ కదలకండి!" రంగారావు భయపడుతూనే అన్నాడు. వారు ముగ్గురూ ఏమీ చేయలేక నుంచుని వుండిపోయారు.

"మేము ముగ్గురం ఉన్నాం! ఒకరు కాకపోయినా మరొకరయినా నిన్ను..." అని అందరిలో చిన్నవాడు ముందరికి కొంచెం జరిగాడు. రంగారావు సరిగ్గా ఆలోచించే స్థితిలో లేడు. అయినా కళ్లజోడున్నతని వైపు తుపాకి చూపించి "ముందు మీ స్నేహితుణ్ని కాల్చివేయవలసి వస్తుంది" అన్నాడు. వెంటనే అతను తగ్గిపోయాడు. పూర్తిగా ఒకనిముషం అందరూ మౌనం వహించారు. తర్వాత ఆ మధ్యవయస్కుడు గొంతు సవరించుకొని "మీరెవరూ?" అని అడిగాడు.

"ముందు మీరెవరో చెప్పండి." రంగారావు సమాధానమిచ్చాడు. మరొక సందర్భములో అయితే ఈ సంభాషణ డ్రామాల్లో నవ్వుపుట్టించి ఉండేది. ఇప్పుడతనికేమాత్రం నవ్వురాలేదు. చక్రవర్తి, "నిజంగా నీకు తెలియదా?" అని అడిగాడు. రంగారావు అడ్డంగా తల ఆడించాడు. చక్రవర్తి, ఆ కుర్రవాడు కొంచెం ఆశ్చర్య పడినట్లనిపించింది.

"ఈయనపేరు సాహా, ఇతని పేరు శర్మ (వర్మ అని ఉచ్చరించాడు)..." చక్రవర్తి నెమ్మదిగా చెప్పాడు. రంగారావుకు మొదట జ్ఞాపకంరాలేదు కాని తర్వాత ఆశ్చర్యపడ్డాడు. సాహా ఒక పెద్ద విప్లవనాయకుడు. అప్పుడు జరుగుతున్న అల్లర్లలో అతని ప్రభా


కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగా పనిచేయును
అన్ని షాపులలో దొరకును
కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు

RATNAM'S 'N' OIL
సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.
ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.
డాక్టర్. రత్నం సన్స్,
ములకపేట బిల్డింగ్స్, అజంత్రా మార్కెట్ వద్ద—హైదరాబాదు-2.


డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చొని వుండే ప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homeopathic College,
(AWM) Jullundur City.

వైబ్రో
గర్భాశయ రోగ నివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమగు సంతానము కలుగజేయును. అన్నిచోట్ల దొరకును. సీసా 2-8-0
కృష్ణా లేబరేటరీ బెజవాడ

# ★ నీలంగుండీ ★

వం చాలా ఉందని విన్నాడు. తనకి తెలియకుండానే, "నాకేమీ తెలియవుగాని అవసరమయితే ఈ తుపాకితో ఉపయోగపడగలను..." అని పణిగాడు. తుపాకి కొంచెం దించాడు కూడా. శర్మ వెంటనే ఆ తుపాకిని లాక్కున్నాడు. చక్రవర్తి తన రివాల్వర్ ను రంగారావు వైపు చూపించాడు.




"ఏం చేద్దాం? ఇతనెవరో కూడా మనకు తెలియదు. నీలంగుండీ కాలర్ మీద ఎర్ర చుక్క చూసి సర్కార్ చెప్పిన మనిషనుకున్నాను — అతను ఈ ఊరివాడు కూడా కాదని విన్నాను!" చక్రవర్తి బాధగా అన్నాడు. "పొరపాటయిపోయింది! పొరపాటయిపోయింది!" అని పణిగాడు.

శర్మ "నేనువెళ్ళి కనుక్కురానా?" అడిగాడు.

"ఎవర్ని? ఎక్కడికి వెళ్ళి?" సాహా ఎదురు ప్రశ్న వేశాడు. "సర్కార్ నాలుగ్గంటలకల్లా ఊరు వదిలి వెళ్ళిపోయి ఉంటాడు......"

"మరి అతని మనిషి మైనట్లు?" చక్రవర్తి దిగులుగా అడిగాడు. ఎవరూ జవాబివ్వలేదు. సాహా తన గడియారంవైపు చూసి, "నాలుగుం పావయింది..." అని పరధ్యాన్నంగా రంగారావువైపు చూశాడు. అతని కళ్ళజోడు మెరుపువల్ల రంగారావు అతని కళ్ళను చూడలేకపోయాడు. "ఇంతకీ మీరెవరో చెప్పలేదు?" రంగారావు తన విషయమంతా విపులంగా చెప్పాడు.

"అయితే ఈ తుపాకిని ఉపయోగించగలవా?" రంగారావు తను 'షికారీ' అని ఒప్పుకున్నాడు.

సాహా మూసి ఉన్న కిటికీని తెరిచి రంగారావును పిలిచాడు. వీధి అవతల ఒక పెద్ద గేటు దగ్గర ఇద్దరు పోలీసువారు నుంచుని ఉన్నారు తుపాకులతో.

"ఆ ఇంట్లోంచి సుమారు అయిదు గంటలికి ఒక టూరింగ్ కారు వస్తుంది. దాని వెనక సీటులో ఒక యూరోపియన్ ఉంటాడు. అతన్ని ఈ తుపాకితో..." అని వదిలివేశాడు. రంగారావుకీ వార్త ఏ విధమయిన ఆశ్చర్యాన్ని కలిగించలేదు. తనని చేయమని కోరేది హత్య అని కూడా అతని కెందుకో అనిపించలేదు.

"ఆ కారు గేటుదగ్గర ఆగకపోతే కొంచెం కష్టం—కొంచెం నేపాగివా చాలు నాకు గురి తప్పదనే ధైర్యం ఉంది. కారులో ఉండేది ఎవరనికూడా తను అడగలేదని రంగారావు ఒక్క క్షణం అనుకుని ఆశ్చర్యపడ్డా వెంటనే అది మర్చిపోయి సాహాను ఇంకా కారు వివరాల నడగబోయాడు.

చక్రవర్తి, "ఏమిటి వాడిని నమ్ముతారా? అసలైన బ్రిటిష్ బానిస!" అని మెల్లిగా అరిచాడు.

"ఇప్పుడు వేరే చేయగలిగినదేముంది? ఇతనుకూడా సిద్ధంగానే ఉన్నాడు కదా. రేపు మళ్ళీ వాడు ఇంగ్లాండ్ కి వెళ్ళిపోతున్నాడు." సాహా నెమ్మదిగానే అన్నాడు చక్రవర్తి ఏదో గొణిగాడు. శర్మ ఇంత

సేపూ మాట్లాడలేదు. కొంచెం ఆవేశంగా "ఇన్నిరోజులుకష్టపడ్డాం!ఎన్నో సార్లు మనం తప్పిపోయినాము! ఈ అవకాశం మళ్ళీ మనకెప్పుడు దొరుకుతుంది? ఎన్నిరోజులు దీనికోసం కాచుకుని కూర్చున్నాం! మన కళ్ళ ఎదురుగా వాడు చావాలి!"

"ఎంత చెడ్డవాడైనా చంపడం అంత తేలికగా చూడవలసిన పని కాదు. అంత ఆవేశం కూడదు శర్మా!" సాహా మందలించాడు. శర్మ ఏదో అనబోతూ ఉంటే, రంగారావు "నేను ఈ ఊరికి రాగానే విన్నాను, ఎవరో పెద్ద అధికారి వచ్చాడని. వాడేనా వీడు?" అడిగాడు.

"విప్లవాన్ని అణగతొక్కడానికివచ్చింది వీడే. చాలామందిని పట్టుకున్నాడు". సాహా ఇంకా నెమ్మదిగానే జవాబిచ్చినా అతను కూడా ఉద్రిక్తుడైనా డనిపించింది రంగారావుకి. సాహామళ్ళీ చెప్తున్నాడు. "వాడు రోజూ అయిదుగంటలకి పక్కనేవున్న క్లబ్బుకి వెళ్తాడు. మరీ దగ్గరకనుక సిబ్బంది ఏమీ ఉండదు. అనీకాక వాడు ఇక్కడ ఉంటున్నాడని ఇంతకుముందే తెలిసింది."

"రేపు పోదామనుకుంటున్నాడు, పాపం! ఈ వేళే వెళ్ళిపోతున్నాడు!" శర్మ నవ్వుతూ అన్నాడు.

"ఇందాకే చెప్పానుశర్మా! ఇందులో తమాషా ఏమీ లేదు!" సాహా మళ్ళీ అతన్ని మందలించాడు.

"కిటికీలోనుంచి తుపాకి కనిపిస్తుందేమో?" రంగారావు సాహాని అడిగాడు. వీధి వెడల్పు దే అయి, గేటు అక్కడనుంచి వందగజాల దూరంఉన్నా ఈ అనుమానం కలిగింది.

"తలుపులు దగ్గరగా వేసి కాల్చు. తుపాకీ బయటికి బాగా తెలియకూడదు."

చక్రవర్తి తొందరగా అన్నాడు, "ఇక మీరు పోవడం మంచిది. నేనూ, శర్మా, ఇతనూ ఉంటాం చాలు. గొడవ జరిగితే మీరిక్కడ ఉండకూడదు!"

సాహాకూడా "సరే"నని ఒప్పుకున్నాడు.

"అంతా అయినతర్వాత ఇతన్నేం చేద్దాం?" చక్రవర్తి అడిగాడు.

"ఎలాగూ అతని సహాయం తీసుకుంటున్నాం కదా? మనంమామూలుగా కలుసుకునేచోటికి తీసుకురండి. దీనిలో వేరే ఆలోచించే విషయమేమీ లేదు"అని సాహా రంగారావు వైపు తిరిగాడు. "మీమీద ఆధారపడుతున్నాము." రంగారావు సమాధానమివ్వలేకపోయాడు. సాహాతక్కిన వారిద్దరితో చెప్పి వెళ్ళిపోయాడు.

రంగారావు కిటికీదగ్గరకెళ్ళి వెలిసోక్కపులోనుంచి గేటుదగ్గర నుంచున్న సిపాయిలను పరీక్షించాడు. వారేదో మాటాడుకుంటున్నారు. గంట చూశాడు. నాలుగూ వలభై అయిదు కావస్తున్నది.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

గ్రూప్ లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

# ★ నీలంగుండీ ★

...మిక్కడనుంచిపారిపోవాలంటే ఎలా?" చక్రవర్తి నడిగాడు. అతను తనవైపు ...ష్టంగా చూసి, "వెనకవైపు తలుపొకటి ...ు. అక్కడనుంచి గోడదూకి పారిపోవా కనుందేమో," అన్నాడు.

"మరి ఈ పెదతుపాకీ—"

"ఇక్కడ వదిలేసి పోదాం, ఈ రూము ...రు బుక్ చేశారో ఎవరికీ తెలియదు," ... చెప్పాడు. చక్రవర్తి తన సంచీలోం...చి కాగితం పొట్లంఒకటి తీసి విప్పాడు. ...దులో మీసాలు, గడ్డాలు, ఒకకళ్ళజోడు, ...న్న పంచలూ, చొక్కాలూ ఉన్నాయి. ...టోపీ కూడా ఉంది. చక్రవర్తి ...త్తిన్ని మళ్ళీ సంచీలో పెట్టేసి ...సరి వేషాలూ మార్చివేశాడు. చిన్నగడ్డం ...టి రంగారావుకి తగిలించాడు. తను ...సాలు పెట్టుకున్నాడు. శర్మకి పెద్దకళ్ళ...జు ఒకటి తగిలించాడు. శర్మ ఈ వేషాలను ...ంచి పరిహాసం చెయ్యబోయాడు కాని ...వైపు కోపంగా చూసేప్పటికి ఆగిపో...డు. రంగారావుకు నవ్వురాలేదు కాని ...కలలో ఉన్నట్లనిపించింది. "ఈ వేషా...్లెందు" కని చక్రవర్తిని అడిగాడు.

"ఒకవేళ మనం పట్నేటప్పుడు గలభా ...తే పనికొస్తాయి..."

శర్మ అతనిమాటకి అడ్డంవచ్చాడు. "గేటు ...కారు కొన్ని సెకండ్లుమాత్రమే ఆగు...ది. ఏమాత్రంఆలస్యం పనికిరాదు! గురితప్పదని ధైర్యంవుందా? తలని కొడ్తావా? గుండెలోనా?" అని అడిగాడు. చక్రవర్తికి మాటలు చిరాకు తెప్పించడం రంగారావు గమనించాడు. మళ్ళీ కోప్పడతాడేమోనని, "తలకి ప్రయత్నిస్తాలే! అయినా మాట్లాడుతూ కూర్చుంటే లాభం లేదు," అంటూ కిటికీ దగ్గరగా వెళ్ళాడు. లోపల ఈ వాదన అతనికి కొంచెం ఏవగింపు కలిగించిందికాని ఆ భావాన్ని అణచివేశాడు. తుపాకి ఎత్తి టెలిస్కోప్‌లో నుంచి చూస్తూ నుంచున్నాడు. గేటుదగ్గర కాపలా ఉన్నవారిలో ఒకడు 'ఎటెన్షన్'లో నుంచోవడంచూసి లోపలనుంచి కారు వస్తోందని గ్రహించాడు. తనపక్కన చిన్న కదలిక జరిగినట్లనిపించి తల తిప్పి చూశాడు. శర్మ ఒక రివాల్వర్ తీసి తనవైపు చూపిస్తున్నాడు.

"చివరికి పిచ్చివేషాలేమైనా వేద్దామనుకుంటున్నావేమో జాగ్రత్త! గురి తప్పిందంటే వెంటనే కాల్చేస్తాను," అన్నాడు.

రంగారావు కేమనాలో తెలియలేదు.

"శర్మా! నువ్వే పిచ్చివేషాలు వేస్తున్నావు! ప్రమాదవశాత్తు గురి తప్పితే అతనేం చేస్తాడు?" అన్నాడు చక్రవర్తి.

శర్మ వెనక్కి తిరిగి "నీకు తెలీదు ఊరుకో!" అని రివాల్వర్ ఇటూ అటూ ఆడించాడు.

రంగారావుకి శర్మ ధోరణి కొంచెం అర్థమయింది. ఇదంతా అతన్ని కంగారు పెట్టింది.



"టికెట్ తీసుకుని చిల్లరమాత్రం ఉంచేయండి!"

చిత్రం: కె. భగవాన్, బందరు.

ధైర్యం తెచ్చుకోటందుకే ఇలా ప్రవర్తిస్తున్నాడు. "ఈ విధంగా గొడవపెట్టే అసలు పని జరగదు. అదిగో కారుకూడా వచ్చేసింది" అని తుపాకిని ఎత్తిపట్టుకుని టెలిస్కోప్ లోనుంచి జాగ్రత్తగా చూడటం మొదలు పెట్టాడు. శర్మా, చక్రవర్తీకూడాపక్కనే నుంచున్నారు.

కారు ఒకక్షణం గేటుదగ్గర ఆగింది. అది చాలా పాతది. టాపు తీసివేసి వుంది. ముందు సీట్లో డ్రైవర్‌తో సహా ఇద్దరు కూర్చుని వున్నారు. వెనక దాంట్లో ఒక తెల్లజాతి మనిషి ఉన్నాడు. గేటువద్దవారి 'సెల్యూట్'కి తనచేతిని ఒకసారి ఎత్తాడు. కారు రోడ్డుమీదికి వెళ్తోందికాబట్టి కొంచెంఆగింది. రంగారావుకన్నీ స్పష్టంగా కన్పిస్తున్నాయి. టెలిస్కోపులో. సరిగ్గా తలకి గురి పెట్టాడు. కారు కదలిపోబోతోంది. కాని రంగారావు తుపాకి పేల్చలేకపోతున్నాడు. ఈ విధంగా తనెవ్వరినీ కాల్చలేడని అతని కప్పుడు స్పష్టంగా తెలిసిపోయింది. ఇది చేతగానితనమేమోననిపించింది కాని ఎందుకో సంతోషంకూడా వేసింది. కారు కొంచెం ముందరికి జరిగింది.

"ఊ! చూస్తావేం, కాల్చు!" అని శర్మ రివాల్వర్‌తో అతన్ని పొడిచాడు. రంగారావు ఉలిక్కిపడటంతో అతని చేతిలోని తుపాకి పేలిపోయింది. కారు ముందు టైరొకదానికి గుండు తగలటం రంగారావు చూశాడు. తుపాకి శబ్దంతో ఆ గది ప్రతిధ్వనించిపోయింది. రంగారావు శర్మవైపు తిరిగాడు. శర్మ తన రివాల్వర్‌ని కిందపడవేసి గోడకి ఆనుకుని మొహం తుడుచుకుంటున్నాడు. ఇందాకటి ఆవేశం తగ్గిపోయి ఇప్పుడు భయపడుతున్నాడని రంగారావు కర్థమయింది.

బయటనుంచి పోలీసు ఈలలూ, కేకలూ వినిపించాయి. "పోదాం, రండి!" చక్రవర్తి శర్మ జబ్బపట్టుకుని ఊపాడు. రంగారావు కిటికీ తలుపులసందులోనుంచి తొంగి చూశాడు. క్రింద పోలీసులు తమ 'బిల్డింగ్' వైపు చూస్తున్నారు. ఆ యూరోపియన్ కారు వెనకాల దాకున్నట్లున్నాడు, కనిపించలేదు. తలుపులు మూసివేసి తుపాకిని మూలపడేశాడు. దాని టెలిస్కోపు ఊడి దొర్లివచ్చేసింది. అనుకోకుండా దాన్ని దీసి జేబులో వేసుకున్నాడు.

చక్రవర్తి, శర్మ తలుపుదగ్గిర నుంచుని ఉన్నారు. చక్రవర్తి తలుపుతీసి ఇటూఅటూ చూసి రమ్మని సంజ్ఞ చేశాడు. ముగ్గురూ అతని వెంట,వారువచ్చినదికాకుండా మరోకవైపు మెట్లను దిగిపోయారు. అప్పటికే గదులు చాలా ముట్టుకు తాళాలు వేసి ఉన్నాయి. చక్రవర్తి ఒక తలుపు

(45 వ పేజి చూడండి)

# ★ నీలంగుండి ★

(24-వ పేజీ తరువాయి)

లోపల వెనుక తలుపులోకి నడిచాడు. ముగ్గురూ గోడదగ్గరికి వెళ్లారు. రంగారావు వెనక్కి తిరిగి చూశాడు. రెండుమూడంతస్తు పైన గదుల కిటికీలన్నీ మూసివున్నాయి. ఒకదాంట్లోంచి ఒక ముసలిమనిషి చూస్తున్నాడు. తక్కిన వాటివద్ద ఏమీ చలనమే లేదు. చక్రవర్తి గబగబ గోడను దూకివేశాడు. తర్వాత తక్కిన వారిద్దరూ దాటారు. గాజుపెంకులవల్ల శర్మకీ, రంగారావుకీ కొంచెం గాయాలు తగిలాయి. అవతలి బయలులో ఎవరూ లేరు. ఒకటి రెండు దీపాలుమాత్రం మెరుస్తున్నాయి. చక్రవర్తి రంగారావు మొదట్లో చూసిన షెడ్డువైపు చూసి 'అక్కడికి పోదాం! త్వరగా రండి!' అని చకచక నడవడం మొదలుపెట్టాడు. "పరిగెత్తకండి! ఎవరైనా చూస్తే అనుమానిస్తారు!" దూరంగా ఈలలు వినిపిస్తూనే ఉన్నాయి.

"మనం ఆ షెడ్డు దగ్గర కెళ్ళేవరకూ చూడకుండా ఉంటే చాలు" అని చక్రవర్తి ఆయాసపడుతూ చెప్పాడు.

"అక్కడికిపోయినంత మాత్రం చేసేదేముంది?" శర్మ త్వరత్వరగా నడుస్తూ అడిగినా అతని గొంతుకలో భయం తెలుస్తూనే ఉంది.

"అవి ఇనుపసామాను గోడౌనులు. అక్కడ మన మనిషి ఒకడు ఉంటాడు. మనం రాగానే మూలగా ఉన్న చిన్న తలుపొకటి తీస్తాడు. అది వేసేసి మనం పారిపోవచ్చు."

షెడ్డుగోడ ఇంకో పాతికగజాలు కూడా లేదు. చక్రవర్తి చెప్పిన తలుపు కనుపించింది. రంగారావు వెనక్కి తిరిగి చూశాడు. తాము వదిలివేసివచ్చిన తోటలో కొందరు పోగయి గోడమీదనుంచి చూస్తున్నారు. వారిలో నలుగురైదుగురు పోలీసులు కూడా కనిపించారు. చక్రవర్తి తలుపుదగ్గరకు వెళ్లి తట్టాడు. రెండుమూడు సార్లు కొట్టిన తర్వాత వెనక చప్పుడయింది. చక్రవర్తి తియ్యమని అరిచాడు. తీస్తూ ఉండగానే గోడకి ఏదో తగిలింది. కొంచెం సున్నం ఊడిపోయి గాటుపడింది. వెంటనే తుపాకి పేలినశబ్దం వినిపించింది. మళ్ళీ రెండుమూడుగుళ్లు వారిచుట్టూ తగిలాయి. చక్రవర్తి, "త్వరపడండి! తుపాకితో కాలుస్తున్నారు!" అంటూ ఉండగా తలుపు పూర్తిగా తెరుచుకుంది. లోపల ఒక బీహారీ కూలివాడు నిల్చుని రమ్మని చెప్పాడు. ముగ్గురూ లోపలికి దూరి వెళ్లారు. ఒక గుండు తలుపు అంచుకు తగిలింది. అందరూ లోపలికి రాగానే ఆ బీహారీ తలుపు వేసేశాడు. వేస్తూ ఉండగా రంగారావు కొందరు పోలీసులు పరిగెత్తుకు రావడం చూశాడు.

చక్రవర్తి తనచేతి సంచిలో నుంచి కొన్ని బట్టలు, రంగారావు అంతకు ముందు చూసినవి, గబగబ తీసి మార్చుకోమని చెప్పాడు. శర్మ, రంగారావు లిద్దరూ తమ వేషాలను, బట్టలను విప్పి చక్రవర్తి ఇచ్చిన వాటిని వేసుకున్నారు. తాము విడిచిన బట్టల నొకమూల సామానుకింద దూర్చేశారు. అవి బీహారీ కూలీలు వేసుకునే ముతక బనియన్లూ, పంచెలూ. వారిని లోపలికి వదిలిన మనిషికూడా వేషంలో ఉన్నాడని గ్రహించాడు. అతను తలుపుకడ్డంగా కొంచెం సామానులాగి వచ్చాడు. బయట అరుపులు మళ్ళీ వినిపించాయి.

"ఇప్పుడెటుపోదాం?" చక్రవర్తి అతన్నడిగాడు. వారిచుట్టూ ఇనుపసామాను పేర్చి ఉంది. కడ్డీలు, ఊచలు, ఎక్కడ చూసినా ఉన్నాయి.

"ముందువైపువెళ్లటానికి వీలు లేదు. ఈపాటికి అటుపోలీసులువచ్చి ఉంటారు. మన ఎడం వైపు సందులోకి మరొక తలుపు ఉన్నది. అటు చూద్దాం" ముగ్గురూ అక్కడికి వెళ్లారు. అతను చెప్పినట్లుగానే ఒక తలుపు ఉన్నది. దాన్ని తీసి, చక్రవర్తి బయటకు తొంగి చూశాడు. రంగారావుకూడా అతని భుజం మీదుగా చూశాడు. అదొక సందు. ఆ సందు నిండా చెక్కపెట్టెలూ, గడ్డీ, పీపాలూ మొదలయినవి పడేసి ఉన్నాయి. ఆ సందు ఒక వైపు ఈ షెడ్డు గోడతో ఆగిపోయి ఉన్నది. మరొకవైపు 'మెయిన్‌రోడ్డును కలుస్తోంది. అందులో ఒకకుక్క నిద్రపోతోంది. వారిని చూసి తలనొకసారి ఎత్తి వాసనచూసి మళ్ళీ పడుకుంది. సందు అవతలవైపు మరొక గోడౌన్ గోడ ఉంది. నలుగురూ 'మెయిన్' రోడ్డులోకి వచ్చారు. అక్కడ జనసమ్మర్దం ఎక్కువగానే ఉంది.

"కంగారుపడకుండా రండి," అని చక్రవర్తి ఏమీ తొందరపడకుండా జనంలో కలిశాడు. తక్కిన ముగ్గురూ అతనివెంట రోడ్డును దాటి చిన్నగల్లీ ప్రవేశించారు. ఆ గల్లీలో చిన్న చిన్న ఇళ్లు చాలా ఉన్నాయి. వాటిలో ఒక దానిలోకి వెళ్లి లోపల వారికోసం సిద్ధంగా ఉన్న ఒక మనిషి సహాయంతో వెనుక తలుపులోనుంచి తప్పించుకు పోయారు మరొక సందులోకి.

* * *

["ఇదీ జరిగిన సంగతి. మేము ఆ ఇంట్లోకి వస్తూ ఉండగానే మెయిన్ రోడ్డుకి పోలీసులు వచ్చారని తెలిసింది". అని రంగారావుగారు కథ ముగించాడు. వేంకటరమణా వెంటనే మాట్లాడలేదు.

"మరి తెలిస్కోపు దాచావన్నావ్ ఏమిటి?" వెంకటేశ్వరరావుఅడిగాడు కొంత సేపయిన తర్వాత.


"అవును చెప్పడం మర్చిపోయాను ఆ తొందరలో దాన్నికూడా నా పంచలో దాచి తీసుకొచ్చాను."

"నాకూడా ఒక సందేహం కలిగిందండి అని నేనన్నాను."

"ఏమిటది?"

"శర్మ నిజంగా విప్లవకారుడు కాదేమో! కావాలనే, మీగురి తప్పాలనే మిమ్మల్ని రివాల్వర్ తో కాల్చాడేమో?"

"అబ్బే, అబ్బే అదేంలేదు! బాగా భయపడి లేని ధైర్యం తెచ్చుకోడాని కలా చేశాడంతే. అసలు అతన్ని ఇదంతా మానుకోమని నా సలహా ఇస్తే మానేశాడు కూడా. ఇప్పుడెక్కడో పనిచేస్తున్నాడు." రంగారావుగారు లేస్తూ అన్నాడు. "వస్తా" మన్పించాడు."] ★




సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, 816, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.